క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

దేవరుప్పుల : స్థానిక ఎస్‌వీ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఓపెన్ ఇంటర్ విద్యనభ్యసించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ పాలబిందెల సుభాష్ తెలిపారు. ఓపెన్ టెన్త్ ఉత్తీర్ణులు, ఇంటర్ ఫెయిల్ అయినవారు ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసే సదవకాశం ఉందన్నారు. ఎంపీసీ, బీపీసీ, సిఈసీ, హెచ్ఈసీ విభాగాల్లో తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో నేటి నుంచి సెప్టెంబర్ 10వ తేదీ లోపు ఎలాంటి అపరాద రుసుం లేకుండా ప్రవేశం పొందవచ్చన్నారు. పూర్తి వివరాలకు 98499 66009, 85550 91124 సెల్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

సీఐని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వేణును యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ, మండల నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. కలిసిన వారిలో నీల రాకేష్, నాగబండి సంతోష్, కలకోల రఘు, రాజేశ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నరేశ్ ఉన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం

కొడకండ్ల : జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జనగామలో నిర్వహించిన జిల్లాస్థాయి ఉపన్యాస పోటీల్లో స్థానిక టీజీఆర్ఎస్ విద్యార్థిని దాసరి వందనగీతం ద్వితీయ బహుమతిని సాధించింది. కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా చేతుల మీదుగా ప్రశంసపత్రం, మెమెంటోను ఆమె అందుకొంది. వందనగీతంను ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

జీపీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలి

బచ్చన్నపేట : గ్రామాల్లో నిత్యం పారిశుద్ధ్య పనులలు చేస్తున్న జీపీ సిబ్బందిని వెంటనే పర్మనెంట్ చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మురళి అన్నారు. బుధవారం పలువురు సిబ్బందితో కలిసి ఒక్క రోజు సమ్మెను చేపడుతున్నట్లు ఎంపీడీఓ మల్లికార్జున్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కొముర్రెల్లి శ్రీనివాస్,ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

బచ్చన్నపేట : మండలంలోని కట్కూర్ గ్రామ దుర్గామాత ఆలయంలో చోరీ జరిగిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం ... గత ఆదివారం ఆలయంలో పూజలు జరిపి సాయంత్రం నిర్వాహకురాలు అంజమ్మ ఆలయాన్ని మూసివేసి తాళం వేసింది. రెండు రోజులు వేరే గ్రామానికి వెళ్లి తిరిగి వచ్చి బుధవారం వచ్చి చూడగా ఆలయ తాళాలు పగులగొట్టి ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఆలయంలో అమ్మవారి బంగారు పుస్తెలతో పాటు ముక్కుపుడక, వెండి కళ్లు, హుండీలోని డబ్బులను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం అందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

దేవరుప్పుల : వాగుపై ఉన్న వంతెనపై నుంచి ఓ వాహనదారుడు మలువు వద్ద అదుపు తప్పి కిందపడగా తీవ్రగాయాలైన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. మండలంలోని ధర్మాపురం రెవెన్యూ పరిధి మల్యాతండాకు చెందిన అజ్మీరా బాలోజీ బైక్‌పై మండల కేంద్రానికి వచ్చి స్వగ్రామానికి వెళ్తుండగా వంతెన మలుపు వద్ద ప్రమాదవశాత్తు మిషన్ భగీరథ పైపులైన్ ఢీకొనగా అదుపు తప్పి సుమారు 20 ఫీట్ల లోతు ఉన్న వంతెన కింద భాగాన పడిపోయాడు. చికిత్స కోసం 108 వాహనంలో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

జనగామ : జనగామ రైల్వేస్టేషన్‌లో బుధవారం రాత్రి 2.15 గంటల సమయంలో సికింద్రాబాద్ వైపు వెళ్లే కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ రైలుకింద పడి సికింద్రాబాద్‌కు చెందిన ఆటో డ్రైవర్ చెరుకుపల్లి బాబురావు(50) మృతి చెందాడు. కొతకాలంగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న అతను జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు.సంఘటన స్థలాన్ని జీఆర్‌పీ పోలీసులు ఆర్.రమణారెడ్డి, బి.సుదర్శన్, సీహెచ్.నరేష్ సందర్శించారు. మృతుడి భార్య ఫిర్యాదు అనంతరం పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

జనగామ రూరల్ : తెలంగాణ సాయుధపోరాట యోధుడు నల్లా నర్సింహులు జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంగళంపల్లి జనార్ధన్ అన్నారు. బుధవారం కలెక్టర్ రిజ్వాన్ భాషాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి సాయన్న, పోపా పట్టణ అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● జెడ్పీ సీఈఓ సరిత

బచ్చన్నపేట : పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అందుకు గ్రామస్తులు కూడా సహకరించాలని జెడ్పీ సీఈఓ సరిత అన్నారు. బుధవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొడవటూర్‌లో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ముందుగా శ్రీ సిద్ధేశ్వరాలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మురుగునీరు నిలువ లేకుండా చూడాలని మురుగు గుంతల్లో మట్టి పోయించాలన్నారు. తాగు నీటి పైపులు లీకేజీలు లేకుండా చూడాలని సూచించారు. గ్రామంలో అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను చూసి చాలా బాగున్నాయని అధికారులను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రఘురామకృష్ణ, ఏపీఓ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి బృంగి రూపాచైతన్య, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవతో పనిచేస్తూ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మధుసూదన్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని స్టేషన్‌ఘన్‌పూర్, పాంనూర్, నమిలిగొండ గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమాల్లో సీనియర్ అసిస్టెంట్ రమేశ్, ఘన్‌పూర్ ఈఓ సత్యనారాయణ, కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



కొడకండ్ల : పీఎస్‌లో మొక్క నాటుతున్న సీఐ మహేందర్‌రెడ్డి

సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి

కొడకండ్ల : పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకై ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై బండి శ్రావణ్‌కుమార్, విద్యార్థినులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. సీఐ మాట్లాడుతూ పరిశుభ్రతతో పాటు మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలోని పీఎస్‌లలో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఏఎస్సై కత్తి రమేష్, హెచ్‌సీ కనకస్వామి, తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: నమిలిగొండ పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ మధుసూదన్

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నర్మెట: నర్మెట, తరిగొప్పుల మండలాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. నర్మెట మండలానికి చెందిన 35 మందికి రూ. 8,15,500లు, తరిగొప్పుల మండలానికి చెందిన 13 మంది లబ్ధిదారులకు రూ.4,47,500లు విలువ చేసే చెక్కులను క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు మాలోత్ శ్రీనివాస్, పద్మజా వెంకట్‌రెడ్డి, తేజావత్ గోవర్ధన్, జొన్నగాని సరిత, ఎండి గౌస్, మంకెన ఆగిరెడ్డి, నీరటి సుధాకర్, రామిని శివరాజు, కమలాకర్‌రెడ్డి, రాజు, రమేశ్, మల్లేష్, జయరాం తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరం

జనగామ : సీఎం రేవంత్‌రెడ్డి నిరుపేదల సంక్షేమార్థం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణానికి చెందిన మహమ్మద్ రాహుఫ్ వైద్యానికి ఆస్పత్రి ఖర్చులు కాగా వారికి మంజూరైన రూ. 58,500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ వేముళ్ల సత్యనారాయణరెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, అభిగౌడ్, నరేష్‌గౌడ్, మధు, ఉదయ్, రాజు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య



భిక్షపతి (ఫైల్)

దేవరుప్పుల : కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై ఊర సృజన్‌కుమార్ తెలిపారు. మండలంలోని మాదాపురం రెవెన్యూ పరిధిలోని దేవునిగుట్టకు చెందిన బానోతు భిక్షపతి(28) ఈ నెల 4న రాత్రి కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి పొంది పురుగుల మందు తాగాడు. చికిత్స కోసం జనగామ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. బుధవారం మృతుడి తండ్రి బానోతు గురు బాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి జనగామ ఏరియా ఆస్పత్రిలో మృతదేహాన్ని పోస్టుమార్టం చేయించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

అంగన్‌వాడీలు ఓనమాలు నేర్పే నిలయాలు

దేవరుప్పుల : పుట్టిన ప్రతి శిశువుకు ఓనమాలు నేర్పే నిలయాలు అంగన్‌వాడీ కేంద్రాలు అని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీఓ టి.సురేష్‌కుమార్ సూచించారు. మండలంలోని పెద్దమడూరు, కడవెండిలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని సామూహిక అక్షరాభ్యాసం చేయించి ముర్రుపాలు, పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శ్రీదేవి, సావిత్రి, హెచ్‌ఎం పద్మశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

లింగాలఘణపురం: మండలంలోని కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పుష్ప తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఇందిరా,సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: పుట్టిన ప్రతి బిడ్డకు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్, కారోబార్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సేవలు వినియోగించుకోవాలి

బచ్చన్నపేట : గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను అర్హత గల వారు వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి సృజన అన్నారు. బుధవారం మండలంలోని కొడవటూర్‌లో అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన, తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి రూపాచైతన్య, తదితరులు పాల్గొన్నారు.



దేవరుప్పుల : కడవెండిలో సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న సావిత్రి

ముర్రుపాలతో రోగ నిరోధక శక్తి

రఘునాథపల్లి: శిశువు జన్మించిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, తద్వారా బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతోందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి అన్నారు. బుధవారం మండలంలోని ఫతేషాపూర్-2 అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, తల్లులకు తల్లిపాలతో కలిగే ముర్రుపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

ఎస్సీ హాస్టల్‌ను సందర్శించిన ఆర్‌డీఓ



స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని పోస్ట్‌మెట్రిక్ ఎస్సీ బాలుర హాస్టల్‌ను సాస్థానిక ఆర్‌డీఓ డీఎస్ వెంకన్న బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్ పరిసరాలు, హాస్టల్‌లో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ కేంద్రంలో ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లేకపోవడంతో డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ తదితర కోర్సులు చదివే గిరిజన విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని, ఈ మేరకు ఇటీవల బీఆర్‌ఎస్‌వీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లకావత్ చిరంజీవినాయక్ ఇచ్చిన వినతిపత్రం మేరకు హాస్టల్‌ను సందర్శించినట్లు తెలిపారు. పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లో అవకాశం కల్పించే విషయమై పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్‌ఐ రవీందర్, ఉన్నారు.

‘శ్రీపతిపల్లి’పై శ్రీహరికి ఎందుకంత కోపం ?

చిల్పూరు: గ్రామంలోని దుర్గామాత అమ్మవారికి కొండా దంపతులు రూ.6 లక్షల విలువైన బంగారు ఆభరణాలు చేయించడం వల్లే దాతలుగా మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ నాయకుడు కొండా మురళిలను ప్రత్యేకంగా ఆహ్వానించగా వారిని గ్రామానికి పోవద్దని అడ్డుకునే ఎమ్మెల్యే కడియం శ్రీహరికి శ్రీపతిపల్లి గ్రామంపై కోపం ఎందుకని బీఆర్‌ఎస్ నాయకుడు కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి ప్రశ్నించారు. మండలంలోని శ్రీపతిపల్లిలో బుధవారం ఆయన మాట్లాడుతూ గతేడాది గ్రామంలో కొండ సినిమా షూటింగ్ జరిగిన సమయంలో కొండా సురేఖ-మురళి దంపతులు వచ్చారన్నారు. ముందుగా దుర్గామాత ఆలయానికి వచ్చి పూజలు చేసిన అనంతరం అమ్మవారికి బంగారుహారం, ముక్కు పుడుక, కమ్మలు చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇటీవల రూ.6 లక్షలతో నగలు చేయించినట్లు పేర్కొన్నారు. ఈనెల 9న దుర్గమ్మకు మొక్కులు చెల్లించడానికి వచ్చేందుకు కొండా దంపతులు సమయం ఇవ్వగా ఇది తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం వారిని మీరు ఎలా వెళ్తారని అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. దాతలుగా వారిని పిలువడంతో పాటు ఎమ్మెల్యేకు కూడా ఆహ్వానం పంపించామన్నారు. ఎన్నికలు ముగిసినందున రాజకీయాలు చేయకుండా అభివృద్ధిలో పాలు పంచుకోవాలని సూచించారు. తనపై కేసులు పెట్టించినా వారిని గ్రామానికి ఆహ్వానిస్తానని మనోజ్‌రెడ్డి అన్నారు.

ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలి

దేవరుప్పుల : ఉన్నత విద్యాభివృద్ధికి కీలకమైన ప్రాథమిక పాఠశాలల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు, బుధవారం మండలంలోని సీర్మాల, సింగరాజుపల్లి, అప్పిరెడ్డి పల్లి, కోలుకొండ, చిన్నమడూరు, పెద్దమడూర్, ధర్మాపురం తదితర పాఠశాలల్లో పర్యటించి ఉపాధ్యాయుల సమస్యలు సేకరించి సంఘ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో ప్రాథమిక పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. గత ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా పదివేల పీఎస్ హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేసి ఎస్‌జీటీలకు పదోన్నతి కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రాజు, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.లక్ష్మణ్ జీ.జోగు వరప్రసాద్, కార్యదర్శులు సీహెచ్ శ్రీనివాస్, నవీన్, పి.వీరారెడ్డి, సజ్జన్, డి.అశోక్, సునిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

50 మందికి షుగర్ పరీక్షలు

జనగామ : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పట్టణ పరిధి వీవర్స్ కాలనీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం డయాబెటిక్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మందికి పరీక్షలు నిర్వహించిన అనంతరం వైద్యులు పలు సూచనలు చేశారు. అలాగే సీనియర్ చేనేత కళాకారులు పిట్టల సత్తయ్య, అంకం అబ్బయ్య, వల్లాల శ్రీహరిని సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరాం శ్రీనివాస్, ఏనుగు నర్సిరెడ్డి, బిక్షపతి, నాగరాజు, యుగేందర్, విజయ్, వెంకటేష్, యాదగిరి, శ్రీను, బాలాజీ, లక్ష్మీనారాయణ, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

ముడిక శిరీషకు ప్రశంస



జఫర్‌గఢ్: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థిని ముడిక శిరీష ప్రథమ స్థానంలో నిలిచింది. కలెక్టర్ రిజ్వాన్ బాషా చేతు లమీదుగా ఆమె బుధవారం ప్రశంసపత్రం, మెమెంటో అందుకుంది. ప్రిన్సిపాల్ అభినందించారు.

అర్హులకే ‘డబుల్ ఇళ్లు’ కేటాయించాలి

● గూడూరులో ఆందోళనకు దిగిన లబ్ధిదారులు

పాలకుర్తి: అర్హులకే ‘డబుల్ బెడ్రూం’ఇళ్లు కేటాయించాలని పాలకుర్తి మండలం గూడూరులో లబ్ధిదారులు ఆందోళనకు దిగారు. బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్‌డీఓ డీఎస్ వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లబ్ధిదారుల ఎంపిక సమావేశంలో 70 ఇళ్లకు 232 దరఖాస్తులు వచ్చాయి. 74 మందిని అర్హులుగా గుర్తించారు. ఈ సందర్భంగా అర్హులకు అన్యాయం చేశారని ఆందోళనకు దిగిన పలువురు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అర్హులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. 550 దరఖాస్తులు వస్తే 232 మాత్రమే విచారించారని కొందరు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ కలెక్టర్‌కు సమాచారం ఇచ్చి ఎంపిక ప్రక్రియ సమావేశం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. తహసీల్దార్ ఎస్.శ్రీనివాస్, ఎంపీడీఓ రాములు, డీటి వేణు గోపాల్ రెడ్డి, ఆర్‌ఐలు పాల్గొన్నారు.



అధికారులను నిలదీస్తున్న లబ్ధిదారులు

కార్మిక పక్షపాతి ఐఎన్‌టీయూసీ

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం(ఐఎన్‌టీయూసీ 327) మొదటి నుంచి కార్మికుల పక్షపాతిగా పనిచేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం ఐలేష్ అన్నారు. ఘన్‌పూర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈఆర్‌ఓ కార్యాలయ జేఏఓ, టీఆర్‌వీకేఎస్ జిల్లా నాయకుడు వీరారెడ్డితో పాటు పది మంది విద్యుత్ ఉద్యోగులు ఐఎన్‌టీయూసీలో చేరారు. ఈ సందర్భంగా ఐలేష్ మాట్లాడుతూ టీఆర్‌వీకేఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి ఐఎన్‌టీయూసీలో చేరడం సంతోషకరమన్నారు. ఐఎన్‌టీయూసీ చేస్తున్న కార్మికుల సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు 327 యూనియన్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు చెట్టిపల్లి నరేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు వీరాంజనేయులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూల మహేందర్, డివిజన్ కార్యదర్శి రాజ్‌కుమార్, విజయ్‌కుమార్, శ్రీనివాస్, ఫయాజ్, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు అతిథి భోజనం

పాలకుర్తి టౌన్: విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు అతిథి భోజనం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని చెన్నూరు కాంప్లెక్స్ హెచ్‌ఎం పి.రమేశ్ అన్నారు. బుధవారం పదోన్నతిపై చెన్నూరు ప్రాథమిక పాఠశాలకు హెచ్‌ఎంగా జ్యోతి శ్రీహరి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేశారు.

గోదాదేవికి విశేష పూజలు

జఫర్‌గఢ్ : స్థానిక లక్ష్మీనర్సింహస్వామి సన్నిధిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో గోదాదేవికి బుధవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అండాళ్ తిరునక్షత్రంలో అమ్మవారికి ఆర్యవైశ్య మహిళలచే ఒడిబియ్యం, పట్టుచీర అమ్మవారికి కట్టించారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, పంచాయతీ సిబ్బందికి పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు పంచాయతీ కార్మికులు చేపట్టనున్న ఒక్కరోజు సమ్మెకు సంబంధించిన నోటీసును స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మధుసూదన్‌కు బుధవారం అందించారు. అనంతరం సమ్మె నోటీసును ఆర్‌డీఓ, స్టేషన్‌ఘన్‌పూర్ ప్రత్యేక అధికారి డీఎస్ వెంకన్నకు ఆర్‌డీఓ కార్యాలయం వద్ద అందించారు. సీఐటీయూ జిల్లా నాయకుడు కొడెపాక యాకయ్య, గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూ నియన్ మండల అధ్యక్షుడు రాజు, కార్యదర్శి జగన్నాథం పాల్గొన్నారు.

రఘునాథపల్లి సంత వేలం రూ 21.14 లక్షలు

రఘునాథపల్లి : జిల్లాలో అతి పెద్ద వారసంతలో ఒకటైన రఘునాథపల్లి అంగడివేలం రెండుసార్లు వాయిదా పడగా ఎట్టకేలకు మూడోసారి నిర్వహించిన వేలంలో రూ 21.14 లక్షలకు చేరింది. ప్రతి గురువారం మండల కేంద్రంలో నిర్వహించే గొర్రెలు, మేకల అంగడిని దక్కించుకునేందుకు 16 మంది ఔత్సాహికులు పోటీపడ్డారు. బుధవారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో గ్రామ ప్రత్యేకాధికారి, డీసీఓ రాజేందర్, ఎంపీఓ వెంకటేశ్వర్లు సమక్షంలో పంచాయతీ కార్యదర్శి కవిత ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. సిండికేట్‌గా మారిన ఔత్సాహికులు మూడోసారి వేలంలో నామమాత్రంగా రూ.13.53 లక్షలకు మాత్రమే పాడారు. ప్రభుత్వం నిర్ణయించిన ఆఫ్‌సెట్ ప్రైజ్ వేలంలో రాకపోవడంతో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి అసహనానికి గురయ్యారు. రీ టెండర్ వేస్తామని, ఎవరి డీడీలు వారు తీసుకెళ్లాలని హెచ్చరించారు. దాదాపు మూడు గంటలకు పైగా జరిగిన వేలంలో నల్గొండ జిల్లా నార్కట్‌పల్లికి చెందిన తెలుసూరి నర్సింహ అత్యధికంగా రూ.21.14 వరకు పాడి అంగడిని దక్కించుకున్నా డు. 08 ఆగస్టు 2024 నుంచి, 31 మార్చి 2025 వరకు అమల్లో ఉంటుందని పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు. కార్యక్రమంలో కారోబార్ అజ్‌మత్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియంను కలిసిన నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెంలో రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామానికి చెందిన కాంగ్రెస్, సీపీఎం నాయకులు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని బుధవారం హన్మకొండలో కలిశారు. గ్రామంలో ధ్వంసమైన బీటీ రోడ్ల సమస్యను పరిష్కరించాలని, ఇప్పగూడెం నుంచి కుర్చపల్లి, కోమటిగూడెం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, శ్మశానవాటిక తదితర పనులను చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే కడియం సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, రవీందర్‌గౌడ్, కట్టయ్య, రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, నర్సింహరాములు, రాజు, యాదగిరి, సీపీఎం నాయకులు రమేశ్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

అర్చకుల సమస్యలు పరిష్కరించాలి

బచ్చన్నపేట : రాష్ట్రంలో ధూప, దీప, నైవేద్యం పథకంలో ఆలయాల్లో పూజలు చేస్తున్న అర్చకుల సమస్యలను పరిష్కరించాలని బ్రాహ్మణ, అర్చక పురోహిత సంఘ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు శ్రీనివాసాచార్యులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కనీసవేతనాలు పెంచి అందించాలని జనగామ జిల్లా అధ్యక్షుడు మిన్నలాపురం ప్రమోద్‌కుమార్ శర్మతో కలిసి హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను కలిసి వినతి పత్రం అందించారు.

చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలి

పాలకుర్తి టౌన్: చేనేత కార్మికులకు బతుకమ్మ చీరల తయారీకి బదులు ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

చిల్పూరు: ఈనెల 9న సరూర్‌నగర్‌లో నిర్వహించే సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్, ఉపాధ్యక్షుడు భూక్యా రాజు తెలిపారు. మండలంలోని ఫత్తేపూర్‌లో బుధవారం సేన మండల ఇన్‌చార్జ్ గుగులోతు మధునాయక్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు.

పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

బచ్చన్నపేట : విద్యార్థులు తమ తోటి వారితో చదువులో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని అప్పుడే అన్ని రంగాల్లో రాణిస్తారని బిషప్ తుమ్మబాల పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ వై.బాల అన్నారు. బుధవారం పాఠశాలలో టెన్త్ చదువుతున్న యశస్విని జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి వక్తృత్వ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచింది. ఆమెను మెమోంటోతో సన్మానించి అభినందించారు.

గురువులతో సన్మానం పొందిన శిష్యుడు

చిల్పూరు: ఆనాడు విద్యను బోధించిన గురువులే నేడు ఆ విద్యార్థిని సన్మానించారు. మల్కాపూర్‌కు చెందిన కేశిరెడ్డి రాజేశ్వర్ నా ఆలోచన పేరుతో బాల్ పెన్నుతో ప్రతీ రోజు చిత్రాలను గీయడంతో పాటు రైతులకు పంటల విషయంలో తగు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా రైతునేస్తం పేరుతో ఓ యూ ట్యూబ్ చానల్ ఏర్పాటు చేశాడు. ఇటీవల రాజేశ్వర్‌రెడ్డి పంటల విషయంలో ఇస్తున్న సూచనలు, సలహాలు చూసిన నాడు పాఠశాలలో బోధించి రిటైర్డ్ ఉపాధ్యాయులు సన్మానించారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: కేరళ రాష్ట్రం వయనాడులో కొండచరియలు కూలి వరదల్లో ప్రజలు మృతిచెందిన సంఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర ప్రభుత్వం సాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు కోరారు. వరద బాధితుల సాయం కోసం సీపీఎం ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్‌లో బుధవారం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

తహసీల్ ఎదుట బీజేపీ నిరసన

పాలకుర్తి టౌన్: దళిత డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బుధవారం బీజేపీ దళిత మోర్చా నాయకులు తహసీల్దార్ కార్యాలయం వద్ద సంయుక్తంగా నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు దుంపలి సంపత్, జిల్లా నాయకుడు శ్రీకాంత్ మాట్లాడారు.

జఫర్‌గఢ్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో దళిత మోర్చా నాయకులు డిప్యూటి తహసీల్దార్ హరిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

ఆర్థికసాయం

రఘునాథపల్లి : మండలంలోని మాదారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు భిక్షపతిగౌడ్ మూడు నెలల క్రితం ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. బాధిత కుటుంబానికి కల్లు గీత కార్పొరేషన్ నుంచి రూ.25 వేలు మంజూరయ్యాయి. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమల్లయ్యగౌడ్, జిల్లా బీసీ వెల్ఫేర్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్లు రావుల కిరణ్, కుమారస్వామి బుధవారం మాదారం చేరుకొని మృతుడి కుటుంబానికి రూ.25 వేల చెక్కు అందజేశారు.

జమాలుద్దీన్‌కు నివాళి

జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి (జి)లో సీపీఎం సీనియర్ నాయకుడు జమాలుద్దీన్ 23వ వర్ధంతిని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం నిర్వహించారు. ఆయన స్థూపం వద్ద నివాళులర్పించడంతో పాటు జెండావిష్కరణ చేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

దేవరుప్పుల : స్థానిక బస్‌స్టేజీ కాలనీలో శతాధిక వృద్ధురాలు ఊడుగు ముత్తమ్మ, సీతారాంపురంలో బాషిపాక స్వప్న మృతదేహాలకు మాజీ ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు తీగల దయాకర్, రవి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పాండుకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. పూలమాల వేసి వాళులు అర్పించారు.

697 మందికి రూ.6 కోట్ల రుణమాఫీ

రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లి పీఏసీఎస్‌లో 697 మంది రైతులకు రూ.6 కోట్లు రుణమాఫీ కానుందని సొసైటీ చైర్మన్ చీమలపాటి రవీందర్ తెలిపారు. సొసైటీ పరిధిలోని 677 మంది అర్హులైన రైతులకు గాను మొదటి విడతలో 111 మందికి రూ 42.73 లక్షలు, రెండో విడతలో 87 మంది రైతులకు 68.79 లక్షలు రుణమాఫీ జరిగిందన్నారు. మిగతా 477 మంది రైతులకు రూ.5 కోట్ల వరకు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు.

నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

జనగామ రూరల్: ప్రజా ఆరోగ్య విషయంలో పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రగొల్లపహాడ్‌కు చెందిన పుట్టపాక లక్ష్మి చిన్నతనంలోనే బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతోంది. వైద్యానికి సాయం కోసం విషయం తెలుసుకున్న కిరణ్‌కుమార్ మంత్రి పొన్నం దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి బాధితకుటుంబానికి రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ అందజేశారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

జఫర్‌గఢ్ : కూనూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 13 ఏళ్ల పాటు పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గ్రామస్తులు బుధవారం సన్మానించారు. మండల నోడల్ ఆఫీ సర్ ఎండీ.పర్వేజ్ మాట్లాడారు. హెచ్‌ఎం సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిల్పూరు: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవని చిల్పూరు ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న అన్నారు. బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో 18 ఏళ్లుగా పనిచేసిన జూనియర్ అసిస్టెంట్ రమేశ్ పాలకుర్తిలోని సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి బదిలీ అయ్యారు. బుధవార అర్చకులు, సహ ఉద్యోగులు, సిబ్బంది సన్మానం చేశా రు.

పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో జూనియర్ అసిస్టెంట్లుగా పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉద్యోగులను ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు,సిబ్బంది సన్మానించారు.